www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -246 మంగళవారం 9 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## రాజ్యసభలో ఇండిగో రగడ

**ఇండిగో సంక్షోభానికి ఆ సంస్థలోని అంతర్గత సమస్యలే కారణం:**

**రామ్మోహన్ నాయుడు**

న్యూఢిల్లీ, **డిసెంబర్ 8 ప్రజావినికిడి:** దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగో సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఇది పూర్తిగా ఇండిగో సంస్థ అంతర్గత సమస్యల వల్లే తలెత్తిందని, ప్రభుత్వ నిబంధనల వల్ల కాదని ఆయన స్పష్టం చేశారు. **మిగతాది 2లో..**




# 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం

## తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి**

- రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- కొత్త రాష్ట్రం అయినా అభివృద్దిలో దూకుడు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం
- దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం
- గాంధీ, అంబేద్కర్ సిద్దాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
- క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు
- అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు
- పెట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం



హైదరాబాద్, **డిసెంబర్ 8 ప్రజావినికిడి:** : తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

**150 ఏళ్ల ప్రస్తానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం**



**వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం**

**అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన**

**దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ**

**ఈ గీతమే జనప్రవాహాన్ని కదలించింది**

**బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది**

**కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు**

**జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ**

న్యూఢిల్లీ, **డిసెంబర్ 8 ప్రజావినికిడి:** దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ..**మిగతాది 2లో..**

## 8వ వేతన సంఘంతో కోటి మందికి పైగా లబ్ధి



**50 లక్షల ఉద్యోగులు, 69 లక్షల పెన్షనర్లకు ప్రయోజనం**

**పే కమిషన్ అమలుపై లోక్‌సభలో కేంద్రం స్పష్టత**

**సిఫార్సుల ఆమోదం తర్వాత నిధులు కేటాయిస్తామని వెల్లడి**


న్యూఢిల్లీ, **డిసెంబర్ 8 ప్రజావినికిడి:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా 50 లక్షల మందికి పైగా ఉద్యోగులు, దాదాపు 69 లక్షల మంది పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారని సోమవారం పార్లమెంటుకు తెలియజేసింది. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు**మిగతాది 2లో..**

## అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**సమ్మిట్‌ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్ష**



హైదరాబాద్, **డిసెంబర్ 8 ప్రజావినికిడి** :పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా ప్రారంభమైంది. సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు.సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్మ మాట్లాడుతూ..**మిగతాది 2లో..**

## రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన

**రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్**

**అబద్దాలే ఆయన శ్వాసగా పాలన**

**రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ**

**రెండేళ్ల పాలనపై బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు**



హైదరాబాద్, **డిసెంబర్ 8 ప్రజావినికిడి:** రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, **మిగతాది 2లో..**

## హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

**ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలజీలకు కేంద్రం**

**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీనిపెంచేందుకు కలసికట్టుగా కృషి**

**రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్ కల సాకారం**

**ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ**

**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్, **డిసెంబర్ 8 ప్రజావినికిడి:** హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే **మిగతాది 2లో..**



## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

**క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే**




హైదరాబాద్, **డిసెంబర్ 8 ప్రజావినికిడి:** ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్**

**ఫ్యూచర్ సిటీలో వంతారా జూపార్క్ ఏర్పాటు**

**ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం**

**విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం**

హైదరాబాద్ **డిసెంబర్ 8 ప్రజావినికిడి:** రాష్ట్ర ఖ్యాతిని ఘనంగా చాటేలా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమిట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. అంతర్జాతీయ, ఆర్థిక సదస్సు కోసం దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చారు. రేపటి సమిట్ కోసం ఇంకా పెద్ద సంఖ్యలో ప్రముఖులు తరలి వస్తున్నారు. . భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహిస్తున్న ఈ సమిట్ లో అంచనా కు మించి తెలంగాణ ప్రభుత్వం వివిధ కంపెనీలు, సంస్థలతో ఎంవోయులు చేసుకుంది. సోమవారం ఒక్క రోజే రూ.4 లక్షల కోట్ల **2లో..**



# 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)

పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు.

లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్ విజన్‌ను స్పష్టంగా వివరించారు. దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ

సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నామన్నారు. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి.. 2047లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని.. నాటికి మనం ఏం సాధించామో చెప్పాలని నిపుణులను కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం? ప్రజల మద్దతు కోరుతామన్నారు. భవిష్యత్తు కోసం మన కలలు నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామన్నారు. అందుకు అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9శాతం జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5శాతం వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశిరచుకున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతోపాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామెంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమ టీమ్‌కు తాను చెప్పేదొక్కటేనన్నారు. కష్టంగా ఉంటే..వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తానని పేర్కొన్నారు. ఇవాళ తాను నిన్నటి కంటే

ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నానన్నారు. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక? ఇవాళ మీరందరూ తమతో చేరారని.. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా విశ్వసిస్తున్నానన్నారు. ఈ తెలంగాణ రైజింగ్ నిరంతర పక్రియ..అంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తూ.. తన ప్రసంగాన్ని ముగించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం ఈ సమ్మిట్ ప్రారంభ వేడుకలు ముగిశాయి. ఆనంతరం వివిధ రంగాలపై సదస్సులు ప్రారంభమైనాయి. సెమీకండక్టర్ రంగంపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. విద్యా రంగంలో గ్లోబల్ సెంటర్‌గా తెలంగాణ చర్చ గోష్టిలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

## రాజ్యసభలో ఇండిగో రగడ

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో ఎంపీ ప్రమోద్ తివారీ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు."ఇండిగో సంక్షోభాన్ని ప్రభుత్వం తేలిగ్గా తీసుకోవడం లేదు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాం. ఈ సమస్యకు ప్రధాన కారణం ఇండిగో సిబ్బంది రోస్టరింగ్, అంతర్గత ప్రణాళిక వ్యవస్థలో ఉన్న లోపాలే. కొత్తగా తెచ్చిన విమాన సిబ్బంది పనివేళల పరిమితి నిబంధనలతో ఎలాంటి సంబంధం లేదు" అని రామ్మోహన్ నాయుడు వివరించారు. అందరితో చర్చించిన తర్వాతే ఈ నిబంధనలు రూపొందించామని, డిసెంబర్ 3 వరకు సర్వీసులు సజావుగానే నడిచాయని గుర్తుచేశారు. ఈ సంక్షోభం కారణంగా ప్రయాణికులు ఎదుర్కొన్న తీవ్ర అసౌకర్యానికి చింతిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇదే సమయంలో, విమాన టికెట్ ధరలు అడ్డగోలుగా పెంచకుండా ప్రభుత్వం పరిమితులు విధించిందని, ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని సభకు హామీ ఇచ్చారు. అయితే, మంత్రి రామ్మోహన్ నాయుడు ఇచ్చిన సమాధానంతో విపక్ష ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యం కూడా ఉందని ఆరోపిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ గందరగోళం మధ్య సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ప్రస్తుతం సమావేశాలు కొనసాగుతున్నాయి.

## అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం దోహదపడుతోందని గవర్నర్ పేర్కొన్నారు. సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. పెట్టుబడులు, ఉపాధి, ఇన్నోవేషన్ ప్రధాన లక్ష్యంగా 27 అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదస్సును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ...నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి తెలిపారు. తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. సంస్కృతి,కళలు,టెక్నాలజీ,పరిశ్రమల హబ్‌గా తెలంగాణ ఉందన్నారు. ఐకమత్యంతోపాటు శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యమని కైలాశ్ సత్యార్థి వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ప్రారంభమైంది. ఈ సమ్మిట్ మంగళవారంతో ముగియనుంది. ఈ సమ్మిట్‌కు సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. దేశ, విదేశీ ప్రముఖులు ఈ సమ్మిట్‌కు హాజరయిన నేపథ్యంలో భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

(మొదటి పేజీ తరువాయి)

బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు. రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమాతర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు. సభలో 'షేమ్ షేమ్' నినాదాలు వినిపించినప్పటికీ, మోడీ వ్యాఖ్యానిస్తూ.. గత శతాబ్దంలో కొన్ని శక్తులు జాతీయ గీతానికి సర్వనాశనం చేశాయని పేర్కొన్నారు. ఆ చరిత్రను వచ్చే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని ప్రధాని మోడీ అన్నారు. 1937లో మహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ వందేమాతరానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్, నెహ్రూలు ఆ పోరాటాన్ని ఎదిరించ కుండా, వందేమాతరం పై విచారణకు ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. జిన్నా ఆందోళన తరువాత సుభాష్ చంద్ర బోస్‌కు నెహ్రూ రాసిన లేఖలో- వందేమాతరం మొత్తం చదివిన తరువాత అది ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని భావిస్తున్నానని ఆయన వెల్లడించారు.

## రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ÷నాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏందన్నారు. . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

## రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడులకు ఎంఓయూలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. ఒక్క పవర్ సెక్టార్ లోనే రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూ కుదిరింది. ఈ ఓ కీలక ఒప్పందం కుదిరింది. ఫ్యూచర్‌సిటీలో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు గుజరాత్‌లోని వన్యప్రాణుల పునరావస కేంద్రం వంతారా యాజమాన్యం ముందుకొచ్చింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వంతారా బృందం ఎంవోయూ కుదుర్చుకుంది. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంగళవారం ఐటీ , వినోదం సెక్టార్ లో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ చేసుకోనుంది. తొలిరోజు జరిగిన సమ్మిట్ కు రెండు వందల మంది విదేశి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమ్మిట్ కు దేశ ,విదేశాల నుంచి నాలుగు వేల మంది హాజరవుతారని అంచనా. తెలంగాణ రాష్ట్రం మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాల న్నదే తమ ఆశయమని సిఎం స్పష్టం చేశారు. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఇదిలావుంటే ఆసియా దేశాలకు చెందిన 2 కీలక కంపెనీలతో ఒప్పందాలు జరిగినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. సింగపూర్‌నకు చెందిన ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. ఈ సంస్థ ఏఐ ఆధారిత డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు. వియత్నాంకు చెందిన విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం జరిగిందన్నారు. ఈ సంస్థ రాష్ట్రంలో సోలార్‌ప్లాంట్లు, ఈవీ, ఎనర్జీ స్టోరేజీ ఏర్పాటుచేయనుంది. ఆసియా దేశాలతో ఆర్థిక భాగస్వామ్యంపై గ్లోబల్ సమ్మిట్‌లో చర్చ జరిగింది. ఈ చర్చలో సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం ప్రతినిధులు పాల్గొన్నారు. విన్‌గ్రూప్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు చేయనుందని మంత్రి ఉత్తమ్ వివరించారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటివాటిపై దృష్టి సారిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో ఒలెక్ట్రా ఎలక్ట్రికల్ కారును సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. స్వయంగా ఆయన కారు నడిపారు.

## 8వ వేతన సంఘంతో కోటి మందికి పైగా లబ్ధి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. 8వ వేతన సంఘం అమలు ఎప్పటి నుంచి ఉంటుంది, దాని విధివిధానాలు, 2026-27 బడ్జెట్‌లో నిధుల కేటాయింపు వంటి అంశాలపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, పే కమిషన్ అమలు తేదీని ప్రభుత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. వేతన సంఘం ఏర్పాటైన నాటి నుంచి 18 నెలల్లోగా తన సిఫార్సులను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వేతన సంఘం సిఫార్సులను పరిశీలించి, ఆమోదించిన తర్వాత వాటి అమలుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందని పంకజ్ చౌధరి హామీ ఇచ్చారు. "ఆమోదించిన సిఫార్సుల అమలుకు ప్రభుత్వం తగినన్ని నిధులను అందుబాటులో ఉంచుతుంది. సిఫార్సుల రూపకల్పనకు సంబంధించిన పద్ధతులు, విధివిధానాలను కమిషనే రూపొందిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 3న 8వ వేతన సంఘాన్ని అధికారికంగా ఏర్పాటు చేసినట్లు, దాని విధివిధానాలను కూడా ఖరారు చేసినట్లు ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు, ఇతర సేవా నిబంధనలకు సంబంధించిన అన్ని అంశాలను ఈ కమిషన్ పరిశీలించి, సిఫార్సులు చేస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ గతంలోనే స్పష్టం చేసింది.

## హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం

(మొదటి పేజీ తరువాయి)

ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో మున్ముందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# స్థలం పై డబ్బులు ఎవ్వరికీ ఇవ్వకూడదు

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్..**



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** బీరప్ప నగర్ లో రహదారి వెడల్పు పేరిట మరమ్మతులు చేస్తుంటే వాటర్ లైన్ పగిలి మూడు రోజులైతున్నప్పటికీ పట్టించుకోకపోవడం వల్ల నేడు బీరప్ప నగర్ ప్రజలు నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. ఈ విషయాన్ని సిపిఐ నాయకత్వం కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఇవాళ సాయంత్రం లోగా మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఒకవేళ పరిష్కరించకపోతే రేపు ధర్నా నిర్వహిస్తామని ప్రజలంతా కలిసి హెచ్చరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ,రోడ్డు వేసే క్రమంలో కొంతమంది అవసరాల కోసం రోడ్డు అలైన్మెంట్ ను మార్చడం వల్ల ఆ దారి వెంబడి ఉన్నటువంటి ఇంటి వాళ్లకు కొంత స్థలం ముందు భాగాన ఉండటం జరుగుతున్నది దీన్ని ఆసరాగా చేసుకుని కొంత మంది ఆ ఇంటి యాజమాన్యాల దగ్గర 50 గజాల వాళ్లకు 50,000,80 గజాల వాళ్లకు లక్ష ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్టు ప్రజలు మాట్లాడుకుంటున్నారు ఈ విషయం సిపిఐ నాయకత్వానికి తెలియడం వల్ల నేడు బస్తి ప్రజలకు ఎవరు కూడా డబ్బులు ఇవ్వద్దని ఆ స్థలం ప్రభుత్వానిదేనని రానున్న రోజుల్లో ఆ స్థలంలో పాదచారుల బాట ఏర్పాటు చేపిస్తామని కాబట్టి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు,మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, లక్ష్మి,నాగలక్ష్మి,భాగ్యమ్మ,సోమేశ్వరి,రవీందర్ రెడ్డి,పిఎన్ రెడ్డి,సువర్ణ బాలాజీ,ఉమా, నర్సింహా, కళ్యాణి,సత్యమ్మ,యాదయ్య,యూసఫ్,వనజ,ప్రభాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో పర్యటించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** సోమవారం రోజు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సత్యసాగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డికాలనీలో పర్యటించడం జరిగింది.కాలనీలో నూతన రోడ్లు,సంక్షేమ సంఘం భవనముకు మరమ్మతులు మరియు కాలనీలో పేరుకుపోయిన చెత్తచెదారాలు తొలగించాలని కాలనీవాసులు కార్పొరేటర్ ని కోరడం జరిగింది.స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలో చెత్తాచెదారాలను వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని మరియు త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ కార్తీక్,కాలనీ అధ్యక్షులు శ్యామ్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ కాళేష్,ట్రెజరర్ శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు అరుణ్ మరియు కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# వరద నీటి కాలువ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(హయత్ నగర్):** హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కమలా నగర్ కాలనీలో జరుగుతున్న వరద నీటి కాలువ (స్టార్మ్‌వాటర్ డ్రైన్) నిర్మాణ పనులను పరిశీలించి,పనుల పురోగతిని వివరంగా తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,ప్రతి వర్షం వస్తే కమలా నగర్ కాలనీలో నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఈ కాలువ నిర్మాణ పనులను చేపట్టామని పనులో ఎటువంటి లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సమయానికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చామని,ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను తీర్చడం వరకు మా పర్యవేక్షణ కొనసాగుతుంది”అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ దామోదర్,ఎఈ హేము నాయక్,బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, కాలనీ ప్రధాన కార్యదర్శి సుబ్బా రావు,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబెర్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**4వ వార్డ్ మెంబర్ కొర్ర సంతోష్**





**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 8,** శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ తాండ నాలుగవ వార్డు మెంబర్ అభ్యర్థి గ్యాస్ పొయ్యి గుర్తుపై ఓటు వేసి తనను వార్డు మెంబర్ గా గెలిపించాలని అభ్యర్థి కొర్ర సంతోష్ కోరారు. సోమవారం నాడు గ్రామంలో కొర్ర సంతోష్ తన మద్దతుదారులతో కలిసి నాలుగవ వార్డులో ఇంటింటా తిరుగుతూ గ్యాస్ పొయ్యి గుర్తుచూపుతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ర సంతోష్ మాట్లాడుతూ మాట్లాడుతూ,వార్డు మెంబర్ అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని,పేదల కష్టాలు తీర్చడానికి ముందుకు వస్తున్నానని గ్రామస్తులను అభ్యర్థించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని,గ్రామానికి సేవ చేస్తూ రుణాన్ని తీర్చుకుంటానని తెలిపారు.

# చందు నాయక్ నే గెలిపిస్తాం..

## ఉప్పరి గడ్డ లో జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం..








**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ ఫారుక్ నగర్ మండలంలోని ఉప్పరిగడ్డ ప్రజల నినాదం.ప్రభుత్వం ఏదైనా సరే మా గ్రామాన్ని అభివృద్ధి చేసింది చందు నాయక్..మా గ్రామ ఈ సర్పంచ్ గా చందు నాయక్ ఉంటేనే అన్ని విధాల తమ గ్రామం అభివృద్ధి చెందుతుందని ఉప్పరిగడ్డ గ్రామ ప్రజలు కోరుతున్నారు. పంచాయితీ ఎన్నికలలో భాగంగా ఫరూక్ నగర్ మండలంలోని ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా చందు నాయక్ బరిలో నిలిచారు. ఈ సందర్భంగా సోమవారం చందు నాయక్ తన ప్రచారాన్ని కొనసాగించారు. ప్రజల ఆటపాటల మధ్య హుషారుగా తన ప్రచారాన్ని కొనసాగించారు. చందు నాయక్ ప్రసారానికి గ్రామస్తులు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలే తనకు శ్రీరామరక్ష అని, గ్రామంలో ఏ ఇంటిని కదిలించిన తన అభివృద్ధి గురించి చెబుతారని,గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసినియోజకవర్గంలోనే ఉప్పరిగడ్డ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, రాబోయే తరాలకు ఏ లోటు రాకున్నా అన్ని సౌకర్యాలు,మౌలిక వసతులు కల్పిస్తానని అన్నారు. 11వ తారీకు జరగబోయే ఎన్నికలలో కత్తెర గుర్తుకు ఓటేసి తనకు మరోసారి సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని కోరారు.

# ఆగిర్యాల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దితా...

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి.. -కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యం...**

**ఉంగరం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి..**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రాష్ట్రంలో అయినా గ్రామాలలో అయినా కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి అన్నారు. సోమవారం కొందుర్గ్ మండలంలోని అగిర్యాల గ్రామంలో తన సోదరుడు శేఖర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సులోచన కృష్ణ రెడ్డి మాట్లాడుతూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కొందుర్గ్ మండలానికి అనేక సంక్షేమ పథకాలను,అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చామని అన్నారు. అదే విధంగా ఆగిర్యాల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు. గ్రామంలో లో ఓల్టేజి సమస్య కారణంగా ఇబ్బందులు తలెత్తితే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కొత్తగా 5 కేవీ ట్రాన్స్ ఫార్మర్ కూడా ఏర్పాటు చేశామని,15 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణం కు భూమి పూజ కూడా చేశామని,గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను సైతం మంజూరు చేయించి పేద ప్రజలకు అందించామని అన్నారు. ఆగిర్యాల గ్రామంలో తన సోదరుడు శేఖర్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారని ఉంగరం గుర్తుకు ఓటేసి తన సోదరుడు శేఖర్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు. గత పాలకుల లోపం గ్రామానికి శాపంగా మారిందని ఇప్పుడైనా గ్రామ ప్రజలు సహకరించి గ్రామాన్ని అభివృద్ధి పరిచే వారికి పట్టం కట్టాలని కోరారు.

# జర్నలిస్టు కృష్ణ ఇంట్లో చోరీ కేసులో వీడిన మిస్టరీ

**రూ.8 లక్షల 62వేల విలువైన నగలు నగదు స్వాధీనం - ఇద్దరు నిందితులు అరెస్టు.. రిమాండ్ కు తరలింపు**

**ఒక బైక్..సెల్ ఫోన్లు స్వాధీనం - షాద్ నగర్ ఏసిపి ఎస్.లక్ష్మీనారాయణ వెల్లడి - పాత నేరస్తుడు సురేందర్ పై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నమస్తే తెలంగాణ దినపత్రిక సీనియర్ జర్నలిస్టు కొండే కృష్ణయ్య అలియాస్ కృష్ణ ఇంట్లో పట్టపగలు జరిగిన చోరీ కేసులో షాద్ నగర్ పోలీసులు పురోగతి సాధించారు. రూ.8 లక్షల 62వేల విలువైన నగలు నగదు స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులు అరెస్టు చేసి - రిమాండ్ కు తరలించారు. అదే విధంగా వారి వద్ద ఒక బైకు సెల్ ఫోన్లు స్వాధీనపరుచుకున్నారు.

సోమవారం షాద్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ మీడియాకు వివరాలను వెల్లడించారు. పట్టణ సీఐ విజయ్ కుమార్ తదిత పోలీసు సిబ్బంది ఈ సమావేశంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసు వివరాలను ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ వెల్లడిస్తూ..షాద్ నగర్ పట్టణానికి చెందిన నమస్తే తెలంగాణ సీనియర్ జర్నలిస్టు కృష్ణయ్య (కృష్ణ) ఇంట్లో డిసెంబర్ మూడవ తేదీన తాళం వేసిన ఇంట్లో మృతి తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి తాళం వేసి కృష్ణ అతని భార్య భాగ్యలక్ష్మి చిన్న రేవల్లి గ్రామానికి పనిమీద వెళ్లారు అని ఎసిపి తెలిపారు. ఊరి నుండి వచ్చి చూసే వరకు ఇంటి తాళాలు విరగొట్టి ఇంట్లో ఉన్న నగలు నగదు దోచుకు వెళ్లారు అని తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని



దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లా రామయ్య గూడ గ్రామానికి చెందిన కావలి సురేందర్ అలియాస్ బుడిగే శ్రీధర్,అలియాస్ ఎల్లయ్య తోపాటు అదే జిల్లా తాండూరు మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన కర్నే నర్సింహులు ఇరువురు తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతుంటారని ఇందులో భాగంగానే ఈ నెల మూడో తారీకున జర్నలిస్టు కృష్ణ ఇంట్లో చోరీకి పాల్పడినట్లు తెలిపారు. 62,000 నగదు,3.2 తులాల బంగారు నాలుగు గొలుసు ఆభరణాలు,మరో బంగారు నల్లపూసల దండ చోరీకి పాల్పడినట్లు ఏసిపి తెలిపారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎసిపి తెలిపారు. పట్టణ సీఐ విజయకుమార్,డిఐ వెంకటేశ్వర్లు,డిఎస్ఐ శివారెడ్డి,క్రైమ్ బృందం కానిస్టేబుల్ మోహన్ కరుణాకర్ జాకీర్ రాజు సంతోష్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ తదితరులు చాకచక్యంగా వ్యవహరించి కేసులో పురోగతి లభించేలా నిందితులను పట్టుకున్నారని తెలిపారు. వీరికి ఉన్నతాధికారుల ద్వారా రివార్డులు అందజేస్తామని తెలిపారు.

## కరుడుగట్టిన నేరస్తులే..

దొంగతనం కేసులో ప్రధాన నిందితుడైన కావలి సురేందర్ పై ఎల్బీనగర్,మేడిపల్లి, సరూర్ నగర్, చైతన్యపురి, భువనగిరి,బాలానగర్ పట్టణం,చంద్రయన్ గుట్ట,గద్వాల, విజయనగరం, వికారాబాద్, ఘట్కేసర్,సంగారెడ్డి, తిరుపతి,సైదాబాద్ పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదయి ఉన్నాయని వీటిలో పలు సందర్భాల్లో జైలుకు కూడా వెళ్లి వచ్చినట్లు సురేందర్ క్రిమినల్ రికార్డు గురించి ఎసిపి ఎస్. లక్ష్మీనారాయణ వివరించారు. నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా ఎన్నికల వేళ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో తల మునుకలై ఉన్న నేపథ్యంలో కూడా చోరీ కేసులు అత్యంత శీఘ్రంగా చేదించి శభాష్ అనిపించుకున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## మదనపల్లి కొత్త తండా గ్రామాన్ని

# అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించాలి - మదనపల్లి కొత్త తండా సర్పంచ్ అభ్యర్థి కొర్ర నీలా దేవ నాయక్



**ప్రహవినికిడి, (శంషాబాద్):** డిసెంబర్ 8,శంషాబాద్ మండలంలోని మదనపల్లి కొత్త శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి కొత్త తండా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మదనపల్లి కొత్త తండా సర్పంచ్ అభ్యర్థి కోర్ర నీలా దేవా నాయక్ అన్నారు.ఈ మేరకు సోమవారం సాయంత్రం మదనపల్లి,కొత్త తండాలో వివిధ బస్తీలలో వారు విరివిగా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.తన కత్తెర గుర్తును అందరికీ చూపిస్తూ తప్పకుండా కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో సర్పంచిగా గెలిపించాలని గ్రామస్తులను కోరారు . మీడియా సమావేశంలో కొర్ర నీలా దేవా నాయక్ మాట్లాడుతూ, మదనపల్లి కొత్త తండాలో సిసి రోడ్లు, డ్రైనేజీలు,వీధి దీపాలు,కరెంటు స్తంభాలు వంటి సేవలు అందించమన్నారు . గ్రామాన్ని అభివృద్ధి చేయలేదని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని వాటిని నమ్మకూడదు అన్నారు మదనపల్లి కొత్త తండా గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానన్నారు గ్రామంలో సమస్యలన్నిటిని ఒక్కొక్కటిగా గుర్తించి వాటిని అంచ లంచలుగా పరిష్కారం చేసి గ్రామాన్ని శంషాబాద్ మండలంలోని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని వారు చెప్పారు గ్రామంలోని అందరూ తనకు మద్దతు పలుకుతున్నారని వారి అందరి ఆశీస్సులు



తనకు లభిస్తున్నాయి గనుక తాను ఈ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తానని ఆశ కలుగుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు ఈనెల 11వ తేదీన జరగనున్న ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

## ఆర్య వైశ్యలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త**

**నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఉప్పల**

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అని వారికి తాను అన్ని విధాలా అండగా ఉంటాను అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.ఆర్యవైశ్య సంక్షేమ సంఘం..శారదానగర్‌దిల్ సుఖ్ నగర్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి హాజరై కావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నూతన కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు.ఆర్య వైశ్య హక్కుల కోసం కృషి చేయాలని ఆయన సూచించారు.తాను ఎల్లప్పుడూ, అండగా ఉంటాను అని పేద ఆర్య వైశ్య పెళ్లి కి పూస్తే మట్టెలు చీర గాజులు అందజేయడం జరుగుతుంది అని పేద కుటుంబాలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు.చదువుకి ఆర్థిక సహాయం కావాలన్నా ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక మందికి విద్యార్థుల చదువు కి బాసట గా నిలుస్తున్నాము అని ఆయన అన్నారు.దేశ వ్యాప్తంగా ఎక్కువగా టాక్స్ కట్టేది ఆర్య వైశ్యులు లే అని అంబానీ నుండి మొదలు పెట్టుకొని అదానీ వరకు 70% వారే కడుతున్నారు అని ఆయన అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్య వైశ్యులు సర్పంచ్ గా వార్డ్ మెంబెర్స్ గా గెలువలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గరపూ దయానంద్ గుప్త,చైతన్య పూరి కార్పొరేటర్ రంగ నర్సింహా గుప్త,బిజెపి నాయకులు మొగులపల్లి ఉపేందర్ గుప్తా ఎన్టీఆర్ కృష్ణ, అధ్యక్షుడు మునుగొంటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి గుండ శ్రీధర్, కోశాధికారి వెంకటేష్ఆర్య వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మాచనపల్లిలో ఉద్రిక్తత...

## సర్పంచ్ అభ్యర్థి తండ్రిపై పాశవిక దాడి..

**పొలం వద్ద ఒంటరిగా ఉన్న రిటైర్డ్ హెచ్ఎంపై దాడికి తెగబడ్డ దుండగుడు..**
**చెవులు కొరుకుతూ గొడ్డలితో హల్చల్..**
**పోలీసుల రాకతో పరారీ..**
**కేసు నమోదు చేసిన ఎస్సై శ్రీశైలం..**

**బొమ్మలరామారం,(ప్రజావినికిడి):**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మాచనపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఉద్రిక్తత చోటుచేసుకుంది. అధికార పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తండ్రిపై,అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పాశవికంగా దాడి చేసిన ఘటన ఆదివారం జరిగింది.



వివరాల్లోకి వెళితే.. మాచనపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్ మాస్టర్ దాసరి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు దాసరి సూర్య ప్రకాష్ రెడ్డి, జనరల్ స్థానంలో అధికార పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆదివారం సూర్య ప్రకాష్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్‌లో ఉన్న ఓటర్లను కలవడానికి వెళ్లారు.ఇదే అదునుగా భావించిన అదే గ్రామానికి చెందిన దాసరి కృష్ణారెడ్డి (అలియాస్ చిన్నోళ్ల కృష్ణారెడ్డి) పొలం వద్ద ఒంటరిగా ఉన్న సర్పంచ్ అభ్యర్థి తండ్రి దాసరి శ్రీనివాస్ రెడ్డిపై దాడికి దిగాడు.



**గొడ్డలితో బీభత్సం..**
శ్రీనివాస్ రెడ్డిపై విచక్షణారహితంగా దాడి చేసిన కృష్ణారెడ్డి, ఆయనను గోళ్లతో రక్కుతూ,చెవులను కొరుకుతూ పైశాచికానందం పొందాడు.అంతటితో ఆగకుండా,అక్కడే చెట్లు నరుకుతున్న కూలీల వద్ద ఉన్న గొడ్డలిని లాక్కొని చంపేస్తానని బెదిరిస్తూ బీభత్సం సృష్టించాడు. దీంతో శ్రీనివాస్ రెడ్డితో పాటు అక్కడి వారు భయభ్రాంతులకు గురయ్యారు.

**పోలీసులను చూసి పరారీ..**
ఎన్నికల బందోబస్తులో భాగంగా స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం ఆ సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై ఘటనా స్థలానికి చేరుకుంటుండగా, గమనించిన నిందితుడు కృష్ణారెడ్డి అక్కడి నుండి పరారయ్యాడు.



**పాత నేరస్తుడే..**
నిందితుడు కృష్ణారెడ్డి గతంలోనూ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై ఇదే రీతిలో దాడులకు పాల్పడినట్లు,అతడిపై పలు కేసులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇలాంటి వ్యక్తులు దాడులకు పాల్పడితే ఓటర్లు భయపడే ప్రమాదం ఉందని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**కేసు నమోదు..**
బాధితుడి ఫిర్యాదు మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై బుగ్గ శ్రీశైలం, దాసరి కృష్ణారెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## కత్తెర గుర్తుపై ఓటు వేసి రవి నాయక్ ను గెలిపించాలి

**-పెద్ద షాపూర్ తండా సర్పంచ్ అభ్యర్థి రవి నాయక్**






**ప్రజావికిడి,(శంషాబాద్):డిసెంబర్ 8,** తన గెలుపు కోసం గ్రామస్తులు విరివిగా ప్రచారం చేస్తూ ప్రచారాన్ని చివరి దశకు తీసుకెళ్లి ఇక గెలుపే ఖాయమన్నట్లు ప్రచారం నిర్వహించడం చాలా విశేషం అని పెద్ద షాపూర్ తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి రవి నాయక్ అన్నారు సోమవారం నాడు పెద్ద షాపూర్ తండాలోని ఇంటింటికి తిరుగుతూ ఆయన సుడిగాలి ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలు తన వెంట ఉంటూ ప్రచారం చేయడం చాలా గొప్ప విశేషం అన్నారు. ఇన్నాళ్లు గ్రామంలో అధికారం చలాయించిన వారికి ఇప్పుడు ఓటు రూపంలో వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉండి తన గెలుపు కోసం దోహదపడుతున్నారని అందుకు ఆయన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు తనను ఆదరిస్తున్నారని తన గుర్తింపునిస్తున్నారని తన వెంట తిరుగుతూ, ప్రచారంలో పాల్గొని తనను పూర్తి విధంగా ప్రోత్సహిస్తున్నారని ఈ ప్రోత్సాహం చూస్తుంటే తన గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాను గెలవగానే మొట్టమొదటిగా గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజలందరి సమక్షంలో సమస్యలను గుర్తించి వాటిని అన్నింటిని అంచలంచెలుగా పరిష్కరించి గ్రామపంచాయతీకి ప్రత్యేకంగా గుర్తింపు తెస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్ నాయక్ తో పాటు గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

**పిల్లోనిగూడ సర్పంచ్ అభ్యర్థి సువర్ణ కృష్ణ**






**ప్రజావినికిడి, (శంషాబాద్):** డిసెంబర్ 8,శంషాబాద్ మండలం పిల్లోనిగూడ గ్రామ సర్పంచ్ గా బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని అభ్యర్థి సువర్ణ కృష్ణ ఓటర్లను కోరారు.సోమవారం నాడు గ్రామంలో ఆమె గ్రామంలోని తన అభిమానులతో కలిసి బస్తి బస్తీలో తిరిగి బ్యాట్ గుర్తు చూపుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలోని సమస్యలన్నీ తనకు తెలుసు అని కనీస అవసరాలు అయినా తాగునీరు డ్రైనేజీ వ్యవస్థలను వెంటనే అమల్లోకి వచ్చేటట్టు చూస్తానన్నారు గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానన్నారు.ఏ ఇంటికి వెళ్ళినా తనను పూర్తిగా ఆపరిస్తున్నారని తన గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆమె అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీకు అన్నీ తెలుసు...మీలో ఒకడిని...

**పేదరికం నుంచి కష్టపడి పైకొచ్చిన వాడిని..**
**అమ్మ,అక్క,అన్న అంటూ మీతో ఉన్నవాడినే..**
**సంగెం గ్రామ ప్రజలు తెలివైన వారు..**
**దేవుని దయవల్ల ఆర్థికంగా మంచిగానే ఉన్నా..**
**అందరి కోరిక మేరకు సర్పంచ్ గా మన ఊర్లో పోటీ చేస్తున్న..**
**యువకులు పెద్దలు అక్కాచెల్లెళ్లు అన్నాతమ్ముళ్ళు నా విన్నపం అర్థం చేసుకోండి..**
**నేను గెలిస్తే మీరు గెలిచినట్టే..**
**మన హక్కులు.. మన గ్రామం అభివృద్ధి నా లక్ష్యం..**
**కత్తెర గుర్తు మీద పోటీ చేస్తున్న మీ వేణుగోపాల్..**




**ప్రజావినికిడి,(కేశంపేట):**
సంగెం గ్రామ ప్రజలకు, నా అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు, పెద్దలకు విన్నపం.మన గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నేను అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను.నాకు కత్తెర గుర్తును కేటాయించారు.నా చిన్న వయసులో నా తండ్రిని కోల్పోవడంతో కడు పేదరికం అనుభవించాను. పేదరికం ఎలా ఉంటుందో నాకు మరొకరు చెప్పాల్సిన అవసరం లేదు.తినే తిని నుండి కట్టే బట్ట వరకు నా జ్ఞాపకాలు మర్చిపోలేనివి.దేవుడి దయవల్ల నా తెలివితో ఆర్థికంగా కాస్త ఎదిగినా ఎక్కడో ఒక లోటు కనిపించింది. నాలాంటివారు గ్రామంలో సహాయం కోసం,బతుకుదెల కోసం,కనీస ప్రాథమిక హక్కుల కోసం నేడు ఇబ్బంది పడుతున్నారని తెలిసి ధైర్యంగా నేను మీ వేణుగోపాల్ ముందుకు వచ్చాను. నాకంటూ ఊరు మీద పడి సంపాదించే ఆలోచన లేదు.ఆ విషయం మన గ్రామస్తులందరికీ తెలుసు.స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినప్పుడు నేను ఒక్కటే విషయం ఆలోచించాను. గతంలో నేను పడ్డ బాధ నా గ్రామంలో ఎవరు పడకూడదని డిసైడ్ అయ్యాను. అందుకే నేను ఎన్నికల్లో మీ అందరి ఆశీర్వాదంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నాను.అడిగిన వారికి సహాయం చేస్తూ ఇంతకాలం ఏ పదవి ఆశించకుండా ముందుకుపోయిన నేను ఈసారి గ్రామ సర్పంచ్ గా మీరందరూ అవకాశం ఇస్తే మిమ్మల్ని నా కుటుంబ సభ్యులుగా చూసుకుంటాను.మన గ్రామ అభివృద్ధి తో పాటు ప్రతి మనిషికి ఉండే చిన్న చితక సమస్యలు నా వంతుగా పరిష్కరిస్తారని హామీ ఇస్తున్నాను.ప్రస్తుతం మన గ్రామంలో పోటీ చేసే అభ్యర్థులు నాకు ప్రత్యర్థులుగా ఇద్దరు ఉన్నారు.అందులో ఒక వ్యక్తి గతంలో 2007 సంవత్సరంలో ఆయన తండ్రి గారి హయాంలో సర్పంచ్ గా గెలిచి గ్రామంలో ఏం చేశారో అందరికీ తెలిసిందే..గోపాల్ రెడ్డి ఆశీర్వాదంతో ఆయన సర్పంచ్ గా గెలిచి చేసిన పనులు అందరికీ తెలిసిందే. అదేవిధంగా ఇప్పుడు కొత్తగా పోటీలో ఉన్న మరో యువకుడు కానీ అతని తరపు వ్యక్తులు కానీ సమాజానికి చేసిన సేవ ఏమీ లేదు. ఇది నేను మీకు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మంచి వ్యక్తిని ఎన్నుకోండి..మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోండి.మీ అందరిలో ఒకడినైన నాకు ఒక్క అవకాశం ఇచ్చి కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే మీ కుటుంబ సభ్యుడిలా మీ వెన్నంటే ఉండి మీ సేవ చేస్తాను.ఇది నా మనస్ఫూర్తిగా దైవ ప్రమాణం చేస్తూ నీకు ఇస్తున్న మాట.ఒక అవకాశం ఇవ్వండి మిమ్మల్ని రాజులా చూసుకుంటా..

## జోరుగా సర్పంచ్ ఎన్నికల్లో ప్రచారం

**కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించాలి - జుకల్ సర్పంచ్ అభ్యర్థి రాళ్ల బండి ఐలమ్మ**




**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 8,** శంషాబాద్ మండల పరిధిలోని జుకల్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలంటే కత్తెర గుర్తుపై ఓటేసి రాళ్ల తనను గెలిపించాలని బండిరాళ్ల ఐలమ్మ ఓటర్లను కోరారు. సోమవారం రాళ్ల బండి ఐలమ్మ తన మద్దతుదారులతో కలిసి గ్రామంలోని వీధి వీధి తిరుగుతూ, ప్రజలను కలిసి తన కత్తెర గుర్తును ఓటర్లకు చూపిస్తూ కత్తెర గుర్తు పై ఓటు వేయాలని కోరారు.జుకల్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలాగా చేస్తానని ఐలమ్మ హామీ ఇచ్చారు. డిసెంబర్ 11తేదీన కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని రాళ్ల బండి ఐలమ్మ కోరారు



# అధికారా.. వీధి రౌడీనా.?

## బూతు పురాణంతో రెచ్చిపోతున్న డిసి..

రిపోర్టర్లు ప్రశ్నిస్తే గజగజ ఊగిపోతున్న వైనం..

అరె తుర్రై అంటూ సంభోదిస్తున్న రీతిలేని డిసి.. రామాంజనేయులు..

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని డీసీ పై ఆరోపణలు..

భారీగా లంచాలు వసూలు చేస్తూ అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** జిహెచ్ఎంసి ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి ఓ వీధి రౌడీల రెచ్చిపోతున్నారు ఆయన నోటికి ఏది వస్తే అది మాట్లాడడం ఇప్పుడు కలకలం రేపుతోంది.అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే రిపోర్టర్లను దూషించడం అరేయ్ తుర్రై అంటూ మాట్లాడుతూ,తన స్థాయిని పూర్తిగా దిగజారి ఓ వీధి రౌడీలా మాట్లాడడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక రిపోర్టర్ తోనే మాట్లాడే పద్ధతిలేని డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి కి ఇక ప్రజలతో ఎంత అసభ్యంగా మాట్లాడుతాడో అంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకుంటే నీకు చెప్పాలా నువ్వు చెప్పినట్టు చేయాలా అంటూ ఆయన నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నాడు మరి ప్రజలు ఇచ్చే జీతం తీసుకుని ప్రజల ప్రజల కోసం ఏర్పాటుచేసిన జిహెచ్ఎంసి నియమ నిబంధనలను అమలు చేయకుంటే తనకు నచ్చినట్టు చేయడానికి మున్సిపల్ శాఖ రూల్స్ ప్రభుత్వానికి సంబంధించినదా లేక ఆయన సొంత రూల్స్ ఆ అన్నట్లుగా మారింది.అన్ని చెప్పి చేయాలి అని మాట్లాడే డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులకు అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించాలా అని మున్సిపల్ చట్టంలో ఉందా ఇది కూడా తనకు తెలియదా అంటే అంత తెలియని తనంతో ఉద్యోగం చేస్తున్నాడా తన పరిజ్ఞానం ఇంతేనా.? అవగాహన లేని మూర? అధికారి సీట్లో కూర్చొని ఇలా సంబోధించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాల వద్ద లక్షలు వసూళ్లు చేస్తున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసిలో పనికిరాని విజిలెన్స్ విభాగంతో ఇలాంటి అధికారులు రెచ్చిపోతున్నారు.ఈ సర్కిల్ పరిధిలో విధులు నిర్వహించే ఏసిపి దేవేందర్,సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తరు వీళ్ళు ప్రభుత్వ అధికారుల ప్రైవేటు ఉద్యోగుల అర్థం కాని పరిస్థితి.అసలు బాధ్యతలేని అధికారులు అంటే మొదటగా వీళ్ళ పేర్లు వినిపిస్తాయేమో మరి కమిషనర్ పాలన ఇంత దరిద్రంగా ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్,జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ పాలనకు ఈ అధికారుల బాధ్యతరాహిత్యమే నిదర్శనం.ఈ అవినీతి అధికారులు అక్రమ నిర్మాణాల వద్ద లక్షలలో,కోట్లు సంపాదిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మన ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతాన్ని పూర్తిగా భ్రష్టు పట్టిస్తుంది.ఇలాంటి అవినీతి అధికారులను ప్రోత్సహిస్తూన్న కాంగ్రెస్ ప్రభుత్వం మారాలి. ఇప్పటికైనా ఈ అధికారుల మాట తీరు మారి ఉద్యోగం నీతి బద్దంగా చేయాలని ప్రభుత్వం వీళ్లపై చర్యలు తీసుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుందాం ఎందుకంటే వీళ్లపై చర్యలు తీసుకునే దమ్ము ధైర్యం జిహెచ్ఎంసి కమిషనర్ కు,రేవంత్ ప్రభుత్వానికి లేదు. కనీసం భగవంతుడన్న తీసుకుంటాడేమో అని కోరుకుందాం.

### అక్రమ నిర్మాణాల జోరు..

ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతోంది. భారీగా లంచాలు తీసుకొని డిప్యూటీ కమిషనర్,ఏసిపి,సెక్షన్ ఆఫీసర్ అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ విషయంలో ఎన్నిసార్లు డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన నాకు చెప్పారు.కదా మేము చర్యలు తీసుకుంటాం,మాకు చెప్పవలసిన అవసరం లేదు,అంటూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని దూషిస్తున్నారని మరి చర్యలు తీసుకునేది ఉంటే ఇన్ని అక్రమ నిర్మాణాలు ఎలా అవుతున్నాయో డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు విజ్ఞతకే తెలియాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చేసేది అక్రమ నిర్మాణాల దందా పైగా ఇష్టారాజ్యంగా మాట్లాడడం ఏమిటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అధికారులను వెంటనే ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల కనుసైగల్లో జహావర్ నగర్ లో పక్కింటి నెంబర్ 1%-1-%2/11/ 1 ఐదు అంతస్తుల భారీ అక్రమ నిర్మాణం జరుగుతుందని అదేవిధంగా ఇదే ఇంటి అడ్రస్ పక్కన భారీ అక్రమ నిర్మాణం జరుగుతుందని స్థానికులు అనేకసార్లు ఫిర్యాదు చేసిన డిప్యూటీ కమిషనర్ ఏసిపి దేవేందర్ సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య అసలు స్పందించడం లేదని అక్రమ నిర్మాణాలను భారీగా లంచాలు తీసుకొని బ్రో చేస్తున్నారని స్థానిక ఆగ్రహం వ్యక్తం చేసినప్పుడు ఇప్పటికైనా జోనల్ కమిషనర్ రవి కిరణ్ జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# పాలమాకుల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా

ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి

పాలమాకుల సర్పంచ్ అభ్యర్థి కొట్కూరి కోటేశ్వర్ గౌడ్





**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 8,**శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని,ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని పాలమాకుల సర్పంచ్ అభ్యర్థి కొట్కూరి కోటేశ్వర్ గౌడ్ అన్నారు.కోటేశ్వర్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గతంలో పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేదని అప్పుడు ఇక నాయకులు గ్రామాన్ని ఏమీ అభివృద్ధి జరపలేదన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో పాలమాకుల లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి అన్నారు రెండు కోట్ల యాభై లక్షలు రోడ్ల కోసం 100 లక్షలు డాక్రా మహిళలకు ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ కాలంలో ఒకరికి కూడా డబుల్ బెడ్ రూమ్స్ రాలేదన్నారు.200 ఉన్న రేషన్ కార్డులను 1500 చేశామన్నారు. ఈ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పాలమాకుల గ్రామస్తులు తనను తప్పకుండా గెలిపిస్తారని తనకు ఆశాభావం కలుగుతుందన్నారు మరికొన్ని ఏరియాలో సీసీ రోడ్లు లేవని అక్కడ కూడా సిసి రోడ్లు ఇస్తామన్నారు అంబేద్కర్ కాలనీలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ బాగా దెబ్బతిన్నదని నేను అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తి చేస్తానని అన్నారు. ఇండ్లపై ఉన్న విద్యుత్ తీగలను తీపిస్తామన్నారు. పాలమాకుల లో ఉన్న వాటర్ సమస్యను తప్పకుండా తీరుస్తామన్నారు గతంలో కొన్ని ప్రాంతాల్లో తన సొంత నిధులతో సొంతంగా బోర్లు వేయించి వీటిని సరఫరా చేయించామన్నారు తాను గెలిచిన తర్వాత ప్రతి వార్డులో ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుని సమస్యలన్నీ పరిష్కరించి పాలమాకుల గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

# చాపకింద నీరులా "ఉంగరం"

## కేశంపేట లో ప్రభంజనం..

జర్నలిస్ట్ రమణ సేవలకు కేశంపేట ప్రజల నీరాజనం.. -మంచి వెంటే కేశంపేట జనం..

ఫలించని డబ్బు మాయ - ప్రేమ ఆప్యాయత ముందుకొస్తున్న వైనం..

**ప్రజావినికిడి,(కేశంపేట):** ఊహించని రీతిలో కేశంపేట మండల కేంద్రంలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. స్థానిక సంస్థల హడావుడి ప్రారంభమైన నాటినుండి అక్కడ పోటీ బరిలో ఉన్న కొంతమంది నాయకులు తమ ఆర్థిక బలం చూపించి అభ్యర్థులను,స్థానిక ప్రజలను డైలమాలో పడేవిధంగా విచ్చల విడిగా డబ్బు పంపిణీ జరిగినట్లు సమాచారం.ఏకంగా ఏకంగా గుర్తులు రాకముందే తమ ఆర్థిక బలం చూపుతూ వర్గాల వారిగా పెద్ద మొత్తంలో డబ్బులు పంపిణీ చేశారని తెలుస్తుంది.ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో ఉన్న తెలివైన గ్రామస్తులు నోటుకు ఓటు వేసే పరిస్థితి లేదని.. తమకు అన్ని విధాల సహకారం అందిస్తూ ఉండే వ్యక్తులకు పటం కట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. కేశంపేట మండల కేంద్రంలో పోటీలో ఉన్న ముగ్గురు అభ్యర్థుల్లో డబ్బులు చల్లి ఓట్లు ఏరుకోవాలనుకునే వారికి బంగపాటు తప్పని పరిస్థితి.ప్రజా సేవలో ఉన్న కొందరి నాయకుల పరిస్థితి పక్కన పెడితే నిరంతరం ప్రజా సమస్యలే ధ్యేయంగా 20 ఏళ్ల పాటు సేవలందించిన జర్నలిస్ట్ రమణ గౌడ్ విషయంలో కేశంపేట గ్రామ




ప్రజలు చాలా క్లారిటీగా ఉన్నట్టు తెలుస్తుంది.గతంలో వార్డు మెంబర్గా సేవలందించిన రమణ గౌడ్ గ్రామస్తులకు చిన్న ఇబ్బంది ఉన్న ముందుండి సమస్య పరిష్కారానికి పోరాడాడు.ప్రస్తుతం పోటీలో ఉన్న ముగ్గురు అభ్యర్థులను ఒకసారి పరిశీలిస్తే కేశంపేట గ్రామం రిజర్వేషన్ బిసి మహిళ కావడంతో జర్నలిస్ట్ రమణ గౌడ్ తప్పని పరిస్థితుల్లో ఆయన సతీమణి వనిత గౌడ్ ను బరిలో నిలిపాడు.పోటీలో ఉన్న మిగతా అభ్యర్థుల మద్దతుదారులతో పోలిస్తే మచ్చలేని వ్యక్తిగా రమణ గౌడ్ కు పేరు ఉంది.ఇదే ఆయనకు కలిసి వచ్చే అంశంగా స్పష్టంగా కనిపిస్తుంది.వృద్ధులు వితంతువులు పేదలు ఇలా ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న ఏ పదవి లేకుండా ఉన్నప్పుడే రమణ గౌడ్ అనే వ్యక్తి ముందు నిలబడి వారికి సహాయం చేసి అండగా నిలబడ్డారని సమాచారం.అయితే నేడు స్థానిక సంస్థల ఎలక్షన్ లో మంచి తనాన్ని మైమరిపించే విధంగా స్థానిక నాయకులు కొందరు పావులు కదుపుతున్నారు. డబ్బులు ఎజెండాగా ఎన్నికలు జరుగుతాయని కేశంపేట మండల కేంద్ర అభ్యర్థులు కొందరు భావిస్తున్నట్లు తెలుస్తుంది.ఇందుకు అనుగుణంగానే గుర్తులు రాకముందే వర్గాల వారిగా గ్రామంలో సుమారుగా 50 లక్షలకు పైగా డబ్బులు పంపినీ జరిగినట్లు విశ్వసనీయ సమాచారం.డబ్బుల పంపిణీ పరంపర ఎలా ఉన్నా ప్రస్తుతం జర్నలిస్ట్ రమణ గౌడ్ కు గ్రామంలో సానుకుల వాతావరణం నెలకొంటుందని చెప్పవచ్చు.డబ్బులు తీసుకుని మచ్చలేని వ్యక్తిగా పేరు ఉన్న వారికి ఓటు వేసేందుకు కేశంపేట గ్రామ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.ఈ నేపథ్యంలోనే చాప కింద నీరులా రమణ గౌడ్ సతీమణి వనిత పోటీలో నిలిచిన' ఉంగరం'గుర్తు చాప కింద నీరులా గ్రామంలో ప్రవహిస్తుంది.

# టీడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ రద్దు..

## త్వరలో కొత్త కమిటీ ఎన్నిక..



**ప్రజావినికిడి,(సూర్యాపేట):డిసెంబర్ 08:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా కమిటీ రద్దయినట్లు ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ప్రకటించారు.అదే విధంగా ఈ జిల్లాకు చెందిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాయిని శ్రీనివాస రావు పదవి కూడా రద్దయిందని చెప్పారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ,జిల్లా కమిటీలో ఇప్పటి వరకు కొనసాగిన అధ్యక్ష కార్యదర్శులు, ఇతర బాధ్యులకు టీడబ్ల్యూజేఎఫ్ తో ఎటువంటి సంబంధం లేదని,సంఘం పేరుతో ఎలాంటి కార్యక్రమాలు చేయరాదని ఆయన అన్నారు.గత నెల 15వ తేదీన హైదరాబాద్ లో జరిగిన ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు జిల్లా,రాష్ట్ర కమిటీలను రద్దు చేయడం జరిగిందని తెలిపారు.సంఘం నుంచి బహిష్కరణకు గురైన బసవపున్నయ్యతో కలిసి సంఘం వ్యవస్థాపక సభ్యులను విభేదించి,ఫెడరేషన్ నియమ నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్న వారిని సంఘం నుంచి శాశ్వతంగా తొలగించాల్సి వస్తుందని అన్నారు. తన ఆధ్వర్యంలో జరిగిన సూర్యాపేట జిల్లా మహాసభ జరిగి, జిల్లా కమిటీ ఎన్నికై ఏడాది అవుతున్నా...ఇంత వరకు ఒక్క సమావేశం కూడా పెట్టకుండా,
ఏ ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో కమిటీ ఎన్నిక చేయకుండా,సభ్యత్వం పెంచకుండా,వ్యక్తిగత ఎజెండాతో ఇష్టానుసారంగా వ్యవహరించి,సంఘం బాధ్యతల్లో ఉన్న తోటి జర్నలిస్టులపై దౌర్జన్యం చేయడం,రాష్ట్ర అధ్యక్షుడికి వ్యతిరేకంగా వ్యవహరించడం వంటి చర్యలకు పాల్పడుతూ సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి పూనుకున్నారని ఆయన ఆరోపించారు.ఈ విలేకరుల సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం,ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ వల్లాల జగన్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## పర్ఫెక్ట్ బాలాజీ మిఠాయి బండారు షాపును ప్రారంభించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**సోమవారం రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ శివాలయం వద్ద నూతన పర్ఫెక్ట్ బాలాజీ మిఠాయి బండారు షాపును బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిఠాయి షాప్ యజమాని పూర్ణం చందు కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, అదేవిధంగా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రావు,నాయకులు శ్రీనివాసరావు,సంజీవ నాయక్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనే మా లక్ష్యం..

## టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి,పత్రిక కు అనుబంధ కాదు -గత రాష్ట్ర,జిల్లా కమిటీలన్నీ రద్దు

## త్వరలో నూతన రాష్ట్ర,జిల్లా కమిటీల ఏర్పాటు.. -వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య..

**ప్రజావినికిడి,(ఖమ్మం):డిసెంబర్ 08:** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సాధించేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాడుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య స్పష్టం చేశారు.సోమవారం ఖమ్మంలోని కోణార్క్ హోటల్‌లో సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని తెలిపారు.టీడబ్ల్యూజేఎఫ్ పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేసేందుకు,సంఘం తమదే అన్నట్లుగా కొందరు మాజీ నాయకులు చేస్తున్న ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్‌లోని వ్యవస్థాపక సభ్యులు అన్ని జిల్లాలు తిరుగుతూ సంఘం బలోపేతానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు.ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో కూడా సంఘాన్ని బలోపేతం చేయడానికి త్వరలో జిల్లా మహాసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి టీడబ్ల్యూజేఎఫ్



సిద్ధమవుతుందని హెచ్చరించారు. జర్నలిస్టుల పక్షాన నిలబడి సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం
మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఐఎఫ్‌డబ్ల్యూజే నిరంతరం పోరాడుతోందని అన్నారు.జర్నలిస్టుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని,సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పూర్తిగా జర్నలిస్టుల సంక్షేమం కోసమేనని మామిడి సోమయ్య మరోసారి స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ పార్టీ ప్రభావం లేకుండా,పూర్తిస్థాయి స్వతంత్రతతో టీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తోందని చెప్పారు.గతంలో కొందరు సంఘం పేరును దుర్వినియోగం చేసి వ్యక్తిగత ప్రయోజనాలు పొందేందుకు యత్నించారని విమర్శించారు.ఇకపై అలాంటి వాటికి తావులేకుండా క్రమశిక్షణాత్మక విధానాలతో సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంతో పాటు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా,వేతన భద్రత,వృద్ధాప్య పెన్షన్,అక్రెడిటేషన్ విధానాల్లో పారదర్శకత వంటి అంశాలపై కూడా ప్రభుత్వ స్థాయిలో సమగ్ర పోరాటం చేపడతామని తెలిపారు.ఈ సమస్యలన్నింటిపై త్వరలో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించడంతో పాటు వివిధ దశల్లో ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.ఖమ్మం జిల్లా జర్నలిస్టులు సంఘ పునర్నిర్మాణంలో చురుకుగా పాల్గొని బలమైన కమిటీ నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న జిల్లా కమిటీల్లో యువ జర్నలిస్టులకు సముచిత



ప్రాధాన్యం ఇస్తామని, అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టుల సలహాలు, మార్గదర్శకత్వంతోనే సంఘాన్ని ముందుకు నడిపిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల సాధన కోసం చిన్న పెద్ద పత్రికలతో పాటు అందరూ జర్నలిస్టులు తమతో కలిసి రావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సమావేశానికి హాజరైన జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ లక్ష్యాలను స్వాగతిస్తూ పూర్తి మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం తీసుకునే ప్రతి పోరాటంలో
భాగస్వాములుగా ఉంటామని స్పష్టం చేశారు.సమావేశం చివర్లో సమిష్టి ఉద్యమంతోనే జర్నలిస్టులహక్కులను సాధించగలమని నినాదాలు చేస్తూ సమావేశాన్ని ముగించారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. ఖమ్మం జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్‌గా టీ.సంతోష్ చక్రవర్తి,కో-కన్వీనర్లుగా అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, నానబాల రామకృష్ణ, వందనపు సామ్రాట్‌లను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఇప్పటివరకు ఉన్న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు చేసినట్లు,త్వరలో కొత్త రాష్ట్ర కమిటీతో పాటు అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్,జి. వెంకటేశ్వర్లు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్,పాల్వాయి జానయ్య,రఘురాం, సాదిక్ పాషా,న్యాయ సలహాదారులు పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో వందేభారత్ స్లీపర్స్

## ప్రారంభానికి ముమ్మరంగా ప్రయత్నాలు

న్యూఢిల్లీ, **డిసెంబర్ 8 ప్రజావినికిడి:** భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన .వందే భారత్ రైళ్లు దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య ఈ సెమీ హైస్పీడ్ రైళ్లు దూసుకెళ్తున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను సైతం పట్టాలెక్కించబోతున్నది. ఈ రైలు సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందించనున్నాయి. తేజస్ రైలు తరహాలో వేగంగా.. రాజధాని రైలు లాంటి సౌకర్యాలు కలిగిన తొలిరైలు ఢిల్లీ-పాట్నా మార్గంలో నడువనున్నది. డిసెంబర్ చివరి నాటికి ఈ రైలు రాకపోకలు సాగించే అవకాశాలున్నాయి. ఈ రైలు ప్రారంభోత్సవానికి సంబంధించిన పనులన్నీ తుది దశలో ఉన్నాయి. ఈ రైలును ప్రారంభోత్సవం కోసం ప్రయాణికులు సైతం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నివేదిక ప్రకారం.. బెంగళూరులోని బీఈఎంఎల్, భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో తయారవుతున్న ఈ వందే భారత్ స్లీపర్ రెండు రేక్‌లలో ఒకటి ఇప్పటికే పూర్తయ్యింది.



తొలి రేక్ డిసెంబర్ 12న ఉత్తర రైల్వేకు బయలుదేరుతుంది. ఆ తర్వాత ఢిల్లీ-పాట్నా మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ఈ రైలులో 16 కోచ్‌లు 827 బెర్త్‌లో ఉంటాయి. ఇందులో 611 థర్డ్ ఏసీ, 188 సెకండ్ ఏసీ, 24 ఫస్ట్ ఏసీ బెర్తులు ఉంటాయి. ఈ రైలును అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దారు. రైలులో ఆటోమేటిక్ డోర్లు, బయో టాయిలెట్స్, సీసీటీవీ కెమెరాలు, వ్యక్తిగత రీడింగ్ లైట్లు, ప్రీమియం క్వాలిటీతో సౌకర్యవంతమైన ఇంటీరియర్ ఉంటుంది. ఈ రైలు గంటకు గరిష్టంగా 160 కిలోమీటర్ల వేగంతో నడిచేలా రూపొందించారు. ఇందులో కవచ్ సిస్టమ్, క్రాష్ రెసిస్టెంట్ స్టక్చర్ వంటి అధునాతన భద్రత టెక్నాలజీ అమర్చారు. అవసరమైతే కోచ్ సంఖ్యను 24కు పెంచనున్నారు. ఢిల్లీ-రాజేంద్రనగర్ మార్గంలో తేజస్ మార్గంలో నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. వారంలో ఆరు రోజులు రాకపోకలు సాగిస్తుంది. రైలు సాయంత్రం పట్నా రాజేంద్రనగర్ టెర్మినల్ నుంచి సాయంత్రం బయలుదేరి ఉదయం ఢిల్లీకి చేరుకుంటుంది. తిరిగి తేజస్ రైలు తరహాలోనే నడుస్తుంది. నెలాఖరు నాటికి వందే భారత్ స్లీపర్ రైలును రెగ్యులర్‌గా నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నట్లుగా దానాపూర్ డివిజన్ ధ్రువీకరించింది.

------------------

## మల్కాజిగిరి ప్రాంతంలో

# మరో రియల్టర్ హత్య



హైదరాబాద్, **డిసెంబర్ 8 ప్రజావినికిడి:** హైదరాబాద్‌లో పట్టపగలే హత్యలు, దోపిడీలు, దొంగతనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీలవల పాతబస్తీలో ఓ రియల్టర్ హత్యకు గురయ్యాడు. వరుస హత్యలు, దాడులతో నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా మల్కాజిగిరిలో జరిగిన రియల్టర్ హత్య కలకలం రేపింది. సోమవారం ఉదయం మల్కాజిగిలోని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సాకేత్ కాలనీ ఫోస్టర్ బిల్లాబాంగ్ స్కూల్ సమీపంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. వెంకటరత్నం అనే రియల్టర్‌ను దుండగులు అతి కిరాతకంగా హతమార్చారు. స్కూటీపై వెళ్తున్న వెంకటరత్నంను వెంబడించిన గుర్తుతెలియని వెక్తులు.. కత్తులతో పొడిచి తుపాకీతో కాల్చి చంపారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా, వెంకటరత్నంపై ధూల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ నమోదై ఉన్నట్లు గుర్తించారు. జంట హత్యల కేసులో నిందితుడిగా ఉన్నట్లు తేలింది. ఆయనను ప్రత్యర్థులే చంపి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక






# అవసరమైతే 24 గంటలు పనిచేయడానికైనా సిద్ధం

యంగ్ హీరోయిన్ కృతి శెట్టి, సినిమా రంగంలో పని గంటలపై జరుగుతున్న చర్చపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొందరు నటీమణులు రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేస్తామని చెప్పడంపై తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. సినిమా పరిశ్రమలో అందరికీ ఒకేరకమైన నియమాలు వర్తించవని, పని గంటలనేది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమని ఆమె అన్నారు. తాను నటించిన కొత్త తమిళ చిత్రం 'వా వాతియార్' ప్రమోషన్‌లో భాగంగా ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో కృతి శెట్టి మాట్లాడారు. "సినిమాలో అందరి పని విధానం ఒకేలా ఉండదు. ప్రతి ఒక్కరూ విభిన్నంగా ఉంటారు. ముఖ్యంగా నటీమణులు తమ జీవనశైలి, పని విషయంలో చాలా స్పష్టతతో ఉంటారు. కాబట్టి, ఎవరికి ఏది సౌకర్యంగా ఉంటుందనే దానిపైనే ఇది ఆధారపడి ఉంటుంది" అని ఆమె వివరించారు. తన వ్యక్తిగత అభిప్రాయం గురించి చెబుతూ, "నాకు ప్రస్తుతం కుటుంబ బాధ్యతలు తక్కువ. శక్తి ఉన్నంతవరకు అవసరమైతే 24 గంటలు పనిచేయడానికైనా నేను సిద్ధం. నేను ఒక డైరెక్టర్ అనుకూల యాక్టర్‌ను. 13 గంటలు నేను సెట్‌లో ఉండాలని దర్శకుడు కోరుకుంటే కచ్చితంగా ఉంటాను. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఒకేసారి హైదరాబాద్, చెన్నైలలో డబుల్ షిఫ్టులు కూడా చేశాను. అయితే, ఎవరైనా తక్కువ గంటలు పనిచేస్తామంటే దాన్ని నేను తప్పుగా చూడను... అది వారి అభిప్రాయం" అని కృతి పేర్కొన్నారు.

పని గంటల విషయంలో నటీనటులు, దర్శకనిర్మాతలు ముందే మాట్లాడుకుంటే ఎలాంటి సమస్యలు రావని ఆమె సూచించారు. "ఒక నటి ఎన్ని గంటలు పనిచేయగలదో ముందే దర్శకనిర్మాతలకు తెలిస్తే, అందుకు అనుగుణంగా ప్రణాళిక వేసుకుంటారు. లేదంటే మరో నటిని ఎంచుకుంటారు. కాబట్టి, ముందస్తు చర్చలే ఈ సమస్యకు ఉత్తమ పరిష్కారం" అని కృతి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు.

## దూసుకుపోతున్న 'దురంధర్' .. 3 రోజుల్లో 100 కోట్లు!



బాలీవుడ్ సినిమా ఒకటి ఇప్పుడు బాక్సాఫీస్ ను ఒక ఊపు ఊపేస్తోంది. యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారు ఈ సినిమాను గురించే మాట్లాడుకుంటున్నారు. అంతగా వాళ్లను ఆకట్టుకున్న సినిమానే 'దురంధర్'. రణ్ వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమాకి ఆదిత్య ధర్ దర్శకత్వం వహించాడు. టైటిల్ తోనే ఈ సినిమా అందరిలోను ఆసక్తిని పెంచుతూ వెళ్లింది. పోస్టర్స్ తోనే ఈ సినిమాపై అంచనాలు .. నమ్మకాలు పెరుగుతూ వెళ్లాయి.

అలాంటి ఈ సినిమా ఈ నెల 5వ తేదీన భారీ స్థాయిలో విడుదలైంది. తొలి ఆటతోనే ఈ సినిమా హిట్ టాక్ ను తెచ్చుకుంది. యాక్షన్ డ్రామా ఆడియన్స్ కి ఒక రేంజ్ లో కనెక్ట్ అయిందనే టాక్ వినిపించింది. టాక్ కి తగినట్టుగానే రోజు రోజుకీ వసూళ్లు పెరుగుతూ వెళ్లాయి. అలా వీకెండ్ పూర్తయ్యేనాటికి ఈ సినిమా 118 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది.

రణ్ వీర్ ఇంతకు ముందు చేసిన సినిమాలలో, 'పద్మావత్' .. 'సింబా' సినిమాలు తొలి మూడు రోజులలో 75 కోట్ల వసూళ్లను దాటాయి. ఆ రెండు సినిమాల వసూళ్లను అధిగమిస్తూ, ఈ సినిమా 100 కోట్ల వసూళ్లను దాటేయడం విశేషం. ఈ సినిమా జోరు చూస్తుంటే మరిన్ని రికార్డులను దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ప్రత్యేకమైన ఆకర్షణగా ఈ సినిమాలో సంజయ్ దత్ .. అర్జున్ రాంపాల్ .. అక్షయ్ ఖన్నా .. సారా అర్జున్ కనిపించనున్నారు. ఈ సినిమా ఓటీటీ హక్కులను భారీ రేటుకు 'నెట్ ఫ్లిక్స్' వారు దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది.

## టాలీవుడ్ లోకి హీరోగా ఎంట్రీ ఇస్తున్న నివేదా థామస్ సోదరుడు




టాలీవుడ్‌లో మరో నూతన కథానాయకుడు అడుగుపెడుతున్నాడు. 'జై లవకుశ', 'జెంటిల్ మెన్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి నివేదా థామస్ సోదరుడు నిఖిల్ థామస్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఆయన నటిస్తున్న తొలి చిత్రానికి 'బెంగళూరు మహానగరంలో బాలక' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ, చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది.

మహి – రాజ్ దర్శక ద్వయం ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. బెంగళూరు నేపథ్యంలో సాగే ఈ కథకు సంబంధించిన పోస్టర్‌ను ఆసక్తికరంగా తీర్చిదిద్దారు. పవన్ కల్యాణ్ 'పంజా' సినిమా ఫస్ట్ లుక్, సత్యం కంప్యూటర్స్, 'కొలవెరి డి' పాట వంటి అంశాలను పోస్టర్‌పై పొందుపరచడంతో ఇది ఒకప్పటి కాలాన్ని ప్రతిబింబించే కథగా తెలుస్తోంది. సయా క్రియేషన్స్, ఫాల్కన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అఖిల్ యమ్మన్నగారి, ఎంఎస్ఎన్ మూర్తి, సీహెచ్ వీ శర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి సాంకేతిక బృందం కూడా బలంగా ఉంది. ఇటీవల విజయవంతమైన 'మ్యాడ్', 'జాతిరత్నాలు' చిత్రాలకు రచయితగా పనిచేసిన ప్రవీణ్ పట్టు స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందిస్తుండటం విశేషం. విశ్వదీప్ సంగీతం సమకూరుస్తుండగా, మల్లు నాయక్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని నిర్మాతలు తెలిపారు.

# 20 నిముషాల పాటు వెంకీ సందడి

### దర్శకుడు అనిల్ రావిపూడి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కామియో రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీలో వెంకీ, చిరు పాటకు సంబంధించిన వార్తతో సినిమాపై అంచనాలు పెరిగి పోతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఎంతసేపు కనిపించబోతున్నాడనే దానిపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ ఇందులో సుమారు 20 నిమిషాలు కనిపిస్తాడని చెప్పాడు. అంతేకాదు క్లైమాక్స్‌లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతాయని క్లారిటీ ఇచ్చేశాడు. ఈ కామెంట్స్‌తో మూవీ లవర్స్‌కు ఫుల్ మీల్స్ వినోదాన్ని గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాడు అనిల్ రావిపూడి.




ఇప్పటికే మన శంకర వర ప్రసాద్ గారు నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రంలో వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేశ్ ఎక్స్‌టెండెడ్ క్యామియో పాత్ర మరింత హైలైట్ కానుందని తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. ఓ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన అనిల్ రావిపూడి, వెంకటేష్ పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందని, కేవలం గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే కాకుండా 20 నిమిషాలపాటు ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తాడని స్పష్టంచేశారు. ఇటీవల వెంకటేష్ ఒక పాట షూట్ కూడా పూర్తి చేశారు. వెంకీ ఎంట్రీతో సినిమా హాస్యభరిత వాతావరణం మరింత పెరిగేలా ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్టార్లు కలిసి కనిపించడం చాలా అరుదుగా జరిగే విషయం కావడంతో, ఈ కాంబినేషన్ స్క్రీన్‌పై సూపర్ ఎనర్జీ క్రియేట్ చేయనుంది. చాలా రోజుల తర్వాత మళ్లీ పూర్తిస్థాయి కామెడీ సినిమాతో వస్తున్నందుకు చిరంజీవి కూడా ఉత్సాహంగా కనిపిస్తున్నారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# హారర్ మూవీ ఈషా ట్రైలర్ విడుదల

ఇటీవలే లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు బన్నీవాస్, వంశీ నందిపాటి. ఈ కాంబో తాజాగా 'ఈషా' పేరుతో ఓ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది. రాజు వెడ్స్ రాంబాయి ఫేం అఖిల్‌రాజ్‌తోపాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ మూవీలో హెబ్బాపటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్నిడిసెంబర్ 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహించిన ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. ఇప్పటి వరకు వచ్చిన రెగ్యులర్ హారర్ థ్రిల్లర్ జానర్‌లో ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది. సినిమా రెగ్యులర్ హారర్ ఫార్ములాకు భిన్నంగా ఉండేలా కనిపిస్తుంది. మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది అని ట్రైలర్ ఆసక్తికరంగా మొదలవుతుంది. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ప్రేక్షకులు ఉలిక్కిపడే ట్విస్ట్‌లు పుష్కలంగా ఉన్నాయని పిస్తుంది. దెయ్యాలు, ఆత్మలు లేవని బలంగా నమ్మే స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎక్స్ పోజ్ చేయడానికి బయలుదేరిన వీరికి, బాబ్లా పృథ్వీరాజ్ రూపంలో ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్ తో వీరు ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడతారు. సైన్స్‌కు, అతీంద్రియ శక్తులకు మధ్య జరిగే క్లాష్ దీన్ని ఆసక్తికరంగా మలిచారు. ట్రైలర్‌లోని విజువల్స్ చాలా వరకు బ్లూ అండ్ డార్క్ థీమ్‌లో సాగాయి. ముఖ్యంగా ఆ పాడుబడిన బంగ్లా, అక్కడ నేల మీద వేసి ఉన్న యంత్రాలు, క్షుద్ర పూజల సెటప్ సినిమాలోని మూడ్ ని ఎలివేట్ చేశాయి. కెమెరామెన్ సంతోష్ లైటింగ్ వాడిన విధానం, దానికి ఆర్ఆర్ ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తోడై కొన్ని చోట్ల ఉలిక్కిపడేలా చేశాయి



## లైంగిక దాడి కేసులో నటుడు దిలీప్ ను నిర్దోషిగా తేల్చిన కోర్టు



మలయాళ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన లైంగిక వేధింపుల కేసులో ప్రముఖ నటుడు దిలీప్ ను కోర్టు నిర్దోషిగా తేల్చింది. ఇప్పటికే బెయిల్ పై బయట ఉన్న నటుడికి ఈ తీర్పుతో ఊరట లభించింది. 2017లో దిలీప్ తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని ప్రముఖ నటి ఫిర్యాదు చేయడం ఇండస్ట్రీని కుదిపేసింది. నటి ఫిర్యాదుతో దిలీప్ ను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆయనను జైలుకు తరలించారు. తర్వాత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన దిలీప్ బెయిల్ పై విడుదలయ్యారు. తాజాగా కేరళలోని ఎర్నాకుళం కోర్టు ఈ రోజు తీర్పును వెలువరిస్తూ దిలీప్ ను నిర్దోషిగా ప్రకటించింది. 2017 ఫిబ్రవరి 17న ప్రముఖ మలయాళ నటి త్రిసూర్ నుంచి కొచ్చికి కారులో ప్రయాణిస్తుండగా కొందరు దుండగులు ఆమె వాహనాన్ని అడ్డగించారు. కదులుతున్న కారులోనే ఆమెను రెండు గంటలపాటు లైంగికంగా వేధించారు. ఈ దాడిని వీడియో తీసి, ఆమెను అవమానించేందుకు ప్రధాన నిందితుడు 'పల్సర్' సునీల్ (పల్సర్ సునీ) ప్రయత్నించాడు. ఇందుకోసం రూ. 1.5 కోట్లకు సునీల్ బృందంతో నటుడు దిలీప్ డీల్ కుదుర్చుకున్నారని ఆరోపణలు వచ్చాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613